మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :05 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 09-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

## సర్పంచ్ నుంచి కేబినెట్ మంత్రి దాకా..

# పార్టీ విధేయతకు దక్కిన గౌరవం



తొలిసారి గెలిచిన ఆ ఎమ్మెల్యే ఆశలు ఫలించాయి. ఇన్నాళ్లు ఊరించిన అమాత్య పదవి ఎట్టకేలకు వరించింది. సామాజిక సమీకరణాలు కూర్పు నాటి సర్పంచ్‌ను కేబినెట్ మంత్రి వరించింది. తోటి ఎమ్మెల్యేలు, మంత్రులు కేబినెట్‌లో చోటు దక్కనుందని చెప్పినప్పటికీ, నెలల తరబడి ఎదురు చూపులు తప్పలేదు. ఏది ఏమైనా ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కడంతో ఆ ఎమ్మెల్యే ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు.

సామాజిక సమీకరణాల కూర్పే లక్ష్యంగా తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగుతోంది. కొత్తగా ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించింది. అయితే ఇందులో బీసీ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కేబినెట్ బెర్త్ వరించింది. రాష్ట్రంలోనే బలమైన ముదిరాజ్ సామాజికవర్గం నుంచి గెలిచిన వాకిటి శ్రీహరి.. తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముదిరాజు సామాజికవర్గం నుంచి గెలిచిన ఒక్కగానొక్క ఎమ్మెల్యే కావడం ఆయనకు వరంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీసీల్లో ముదిరాజ్ సామాజికవర్గం చాలా బలంగా ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అయితే ప్రజాప్రతినిధుల విజయావకాశాలను డిసైడ్ చేసే స్థాయిలో ఉన్నారు. దీంతో ఆ సామాజిక వర్గానికి కేబినెట్‌లో చోటు కల్పించడం తప్పనిసరిగా మారింది.

అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి కేబినెట్‌లో మంత్రి పదవి కోసం పెద్దగా ఆశలు పెట్టుకోలేదు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. కానీ విస్తరణలో మాత్రం మంత్రి పదవి కోసం భారీ ఆశలు పెట్టుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ మక్తల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచార సభ నిర్వహించిన సందర్భంగా ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే ముదిరాజ్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే శ్రీహరిని మంత్రిని చేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆశీస్సులు వాకిటి శ్రీహరికి మెండుగా ఉన్నాయి.

సర్పంచ్ నుంచి మంత్రి వరకు..

వాకిటి నర్సింహులు, రాములమ్మకు ఎనిమిది మంది సంతానంలో వాకిటి శ్రీహరి ఒకరు. డిగ్రీ వరకు చదివిన ఆయనకు 2000 సంవత్సరంలో లలితతో వివాహం జరిగింది. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అచ్యుత్ రామ్, అమిత్ రాజ్ ఇద్దరు కుమారులు. వాకిటి శ్రీహరిది స్థానికంగా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం. ఇక మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాజకీయ ప్రస్థానం చాలా ఆసక్తికరంగా సాగుతూ వచ్చింది. సర్పంచ్‌గా ప్రస్థానం ప్రారంభించి, నేడు రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. 1995 నుండి కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభమై సుదీర్ఘంగా నేటికీ 28 సంవత్సరాలుగా నిఖార్సైన కాంగ్రెస్ వాదిగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, పార్టీకి వీర విధేయులుగా పనిచేస్తూ ఏకంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆశీస్సులు కలిగిన నేతగా ఎదిగాడు.

2 లో

## ఫస్ట్ టైం ఎమ్మెల్యేగా గెలిచిన నేతకు జాక్‌పాట్..!



మంత్రివర్గంలో స్థానం దక్కడంపై ధర్మపురి కాంగ్రెస్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ఆదివారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో స్థానం దక్కడం సంతోషంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేశారు. ఇది జీవితంలో మరిచిపోలేని రోజుగా భావిస్తున్నానని.. తన లాంటి సామాన్య కార్యకర్తకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వడం అదృష్టం అన్నారు. సీఎం రేవంత్ సారథ్యంలో అన్ని వర్గాలకు అవకాశాలు దక్కుతున్నాయని చెప్పారు.. మాదిగ సామాజికవర్గం తరపున కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అడ్లూరి లక్ష్మణ్.తెలంగాణ కొత్త మంత్రులు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారిచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# మాగంటి భౌతికకాయాన్ని చూసి విలపించిన కేసీఆర్



## భావోద్వేగానికి గురైన కేసీఆర్...

మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ . గోపీనాథ్ భౌతికకాయాన్ని చూసి విలపించారు. గంభీరమైన వ్యక్తిత్వంతో కనిపించే ఆయన కంటతడి పెట్టుకున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాంగటి అకాల మృతిపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. మాగంటి గోపినాథ్ మృతి వార్త తెలియగానే ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి మాదాపూర్‌లోని మాగంటి నివాసానికి చేరుకున్న కేసీఆర్.. గోపినాథ్‌ను అలా చూసి కంటతడి పెట్టుకున్నారు. కేసీఆర్ వెంట కేటీఆర్, హరీష్ రావు సహా.. పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు ఉన్నారు.

2 లో

## తెలంగాణ కేబినెట్ విస్తరణ..

# ముగ్గురికీ లక్కీ ఛాన్స్



హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ విస్తరణలో కొత్తగా ముగ్గురికి అవకాశం దక్కింది. వీరిలో గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు రేవంత్ ప్రభుత్వం ఛాన్స్ కల్పించింది. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నూతన మంత్రులతో ఇవాళ (ఆదివారం) రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేశారు. కొత్త మంత్రులకు ఈరోజు సాయంత్రం శాఖల కేటాయింపు చేసే అవకాశాలు ఉన్నాయి.

నూతన మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

ప్రమాణ స్వీకారం చేసిన నూతన మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకి అభినందనలు చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న రామచంద్రనాయక్‌కు కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.


తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్

తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్‌ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రెండు రోజుల్లో ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

2 లో

## ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం వెనుక


## తెలుగు మహిళ ఇంజనీర్!



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చినాబ్ బ్రిడ్జి నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు ఓ తెలుగు మహిళా ఇంజనీర్ ఆవిడే డా.జి .మాధవీలత. ఉధమ్‌పూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ (%ఖూదీ=ా%)లో భాగంగా ఉన్న చినాబ్ వంతెన రెండు ఎత్తైన కొండల నడుమ విల్లు ఆకారంతో అత్యంత ఎత్తున ఇనుముతో నిర్మించిన ఇంజనీరింగ్ అద్భుతం చినాబ్ వంతెన. 21 ఏళ్ల పాటు సాగిన ఈ రైల్వే వంతెన నిర్మాణంలో హిమాలయ ప్రాంతంలోని సంక్లిష్ట భౌగోళిక పరిస్థితులను అధిగమించడంలో తెలుగు మహిళ ఇంజనీర్ పాత్ర, నైపుణ్యం కీలకంగా ఉంది. 2005 నుంచి 2022 వరకు 17 సంవత్సరాల పాటు మాధవి లత చినాబ్ ప్రాజెక్టులో నార్తర్న్ రైల్వే కాంట్రాక్టర్ అఫ్‌కాన్స్‌తో కలిసి పనిచేశారు. జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా సేవలందించారు.ప్రాజెక్టు నిర్మాణం కీలక పాత్ర ప్రాజెక్టు నిర్మాణ సమయంలో స్థిరమైన డిజైన్ లేకుండా, మాధవీలత బృందం డిజైన్-అస్-యు-గో విధానాన్ని అవలంబించింది.

2 లో

# కాళేశ్వరం ప్రాజెక్టు విమర్శలపై హరీష్‌రావు కౌంటర్



కాళేశ్వరంపై ప్రభుత్వం చేస్తున్న విమర్శలకు పిన్ టు పిన్.. కౌంటర్ ఇచ్చారు మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కాళేశ్వరంపై క్లారిటీగా వివరించారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణకు జీవధార లాంటిదన్నారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదన్నారు. కాళేశ్వరం అంటే.. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్‌హౌస్‌లు అన్నారు. 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజీ, 240 టీఎంసీల నీటి వినియోగం ఇవన్నీ కాళేశ్వరంలో భాగమన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నాయని, 2 పిల్లర్లు కుంగితే, ప్రాజెక్ట్ మొత్తం కుంగినట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు హరీష్.

8 ఏళ్లలో కనీసం అనుమతులు తేలేదు:

2007లో ప్రాణహిత చేవేళ్లకు శంకుస్థాపన చేసి.. నాలుగేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్న కాంగ్రెస్.. 8 ఏళ్లలో కనీసం ప్రాజెక్ట్‌కు అనుమతులు తేలేదని విమర్శించారు హరీష్‌రావు. కాళేశ్వరంతో అనేక చెరువులు, చెక్ డ్యాంలు నింపామన్నారు. కాళేశ్వరం నీళ్లతోనే తెలంగాణలో సాగు పెరిగిందని చెప్పారు.

కాళేశ్వరంపై బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని టీవీ9తో చెప్పారు మంత్రి

2 లో

# సంపాదకీయం

ఎవరికైనా తల్లిదండ్రులే ఆదర్శం. బిడ్డలకు వారే నిజమైన హీరోలు. హీరోలంటే 'రీల్' జీవితంలోని వారు కాదు, 'రియల్' జీవితంలోని వారు. ఆ తల్లిదండ్రులు లేని రోజొకటి వస్తుందనే విషయం ఊహకు కూడా రాదు. అకస్మాత్తుగా కన్నవారు దూర మైతే ఆ దుఃఖం ఎంత వేదనాభరితమో ఊహించాల్సిందే. గడ్డం సతీష్ పుస్తకం 'బాపు' అలాంటి వేదనాభరిత తలపోత. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి తెలంగాణ పల్లె పేద రైతు. తల్లి అజ్జిరవ్వ (వజ్రమ్మ). 30 గుంటల తరిపొలం, 10 గుంటల శెల్క (పెరడి)లో జీవితమంతా ఆ మట్టితోనే బతికిన పేద రైతు. ఆరుగాలం కష్టించి పనిచేసినా ఆ పూటకు ఎల్లదీసుకోవటమే కనాకష్టంగా జీవితాన్ని గడిపిన కష్టజీవి. ఉన్నొక్క బిడ్డ పెండ్లి కోసం తరిపొలాన్ని, కన్న కొడుకు కాలేజీ ఫీజు కోసం ఇంటి పైకప్పుగా ఉన్న రేకులను అమ్మిన కూలి రైతు. ఆయన జీవితాన్ని చెప్పే క్రమంలో తెలంగాణ జీవన సౌందర్యం ఈ పుస్తకం పేజీల నిండా పరుచుకున్నది. 'బాపు'లో విజువల్ ఫ్రేమ్ లన్నీ రవివర్మ గీసిన అందమైన సహజమైన తెలంగాణ జీవన చిత్రాల వంటివి. ఈ పుస్తకంలో ఉన్న ఇరవై రెండు దృశ్య ఖండికలలో మొదటి మూడు సతీష్ తండ్రి గడ్డం రామస్వామి స్మరణలో రాసినవి కాగా, తర్వాతి ఆరు ఆయనతో ఉన్న ఆవిరవని అనుభవాలు, జ్ఞాపకాలు. సతీష్ రాతలో ఉత్తర తెలం గాణ యాస వన్నెలద్దుకున్నది. తెలంగాణ మట్టి పరిమళం అద్దుకున్న భాష ఎంత అందమైనదో సతీష్ రాసిన ప్రతి వాక్యం లోనూ కనపడుతుంది:

"ఎప్పుడు అడ్లమ్మినా లాగోడి కర్సులు, కైకిలోళ్ల కర్సులు అన్నిపోను మిగిలేటియి రెండు వేలో, మూడు వేలో. అవిదెచ్చి అజ్జిరవ్వకిస్తే వాటిని ఓరకు వెట్టేది అమ్మ. ఓరకు వెట్టుడంటే బ్యాంకు లాకర్లనో, అల్మార్లనో గాదు. ఇటుకపెల్లల కిందనో, బియ్యం సంచిల్నో.. సందుగుల్నో దాని వెట్టేది. ఇగ ఇంట్ల పైసలుంటే బాపు చేతులుత్తగుండయి. వాటిని నాల్గయిదు సార్లు లెక్కవేత్తడు. అట్లెందుకు, అన్ని సార్లు లెక్కవెడ్తవే బాపు.. అని నేనోసారి అడిగిన. 'మీ అయ్య ఊకె లెక్కవెడ్తే పైసలు డబులైతయిరా' అని అజ్జిరవ్వ పరాష్కమాడుకుంట ఇల్లూడుస్తున్నది. 'నిజమేనానె బాపు' అని అడిగిన. 'దాని మొకం.. అదట్లనే ఒర్రుతది బిడ్డా. మన జేతుల గిన్నిగనం పైసలెప్పుడుంటయిరా, అడ్ల పైసలొచ్చినప్పుడేనాయె! రెండు మూర్రోజులైతే ఎక్కడియక్కడ గడ్తం. అట్లా గట్టినంక మనకేం ఉంటయి. ఐదార్నెల్లు కట్టవడ్తె అచ్చిన పైసల్ని నాలుగైదు సార్లనన్న లెక్కవెట్టుకోవద్దారా? కట్టాన్ని కండ్ల నిండా సూసుకోవద్దారా కొడుకా?" ('రేకుల కింద రెక్కలు')

ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చినంక పెట్టుబడులు, చేసిన అప్పులు పోను ఏమీ మిగలని జీవితాలకు, వడ్లు మార్కెట్‌కు పంపి అమ్మిన తర్వాత వచ్చిన బిల్లు పైసలనే తనివిదీరా లెక్కవెట్టి తుర్తిపడే తెలంగాణ రైతు జీవితాల మురిపాలు, ఆనందాలకు ఇదొక తార్కానం.తెలంగాణ జన జీవితంలోని కష్టనష్టాలు, కన్నీళ్లు, చిన్న చిన్న ఆనందాలు, పిల్లల మురిపాలు ఒక ఎత్తు అయితే, శ్రమజీవుల జీవనంలోని ప్రజాస్వామికత మరో ఎత్తు. స్త్రీ పురుష సమానత్వం విలువల గురించి సిద్ధాంతాలు, వాద సంవాదాలు ఎన్నో ఉన్నాయి. కానీ, సహజంగానే తెలంగాణ జన జీవితంలో ప్రజాస్వామికత, స్త్రీ పురుష సమానత్వం అడుగడుగునా కనిపిస్తుంది. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి, తల్లి అజ్జిరవ్వనే తీసుకుంటే%-% రామస్వామి పొద్దున ఎగిలివారంగనే (అంటే ఉదయం నాలుగున్నర ఐదు గంటలకు) లేసి పొయ్యి అంటివెడ్తడు. కిరసనాయిల్, ఇంకా ఇతర చెత్తా చెదారం లేకుండనే పొయ్య అంటివెట్టుట్ల అతనికి అతనే సాటి. పొయ్యి అంటివెట్టి ఇంటిల్లి పాదికి ఆ పొయ్యి మీద చాయ వెడ్తడు. ఆ తర్వాత అజ్జిరవ్వ లేసి బాసన్లు తోమి పొయ్యి అల్కి, ఇంటిముంగట వాకిలు ఊడుస్తది. అప్పుడు రామస్వామి బోరింగ్ కాన్నుంచి బిందెల నీళ్లు తెచ్చి వాకిట్ల సల్లుతడు. రామస్వామి నీళ్లు జల్లితే అజ్జిరవ్వ ముగ్గులేస్తది. అజ్జిరవ్వ బట్టలుతికితే రామస్వామి ఆరేస్తడు. ఏడెనిమిది గంటలకల్ల ఇంత వండి బిడ్డకు బడికి సద్దిగట్టి, మిగిలింది గిన్నెల వెట్టుకొని, నెత్తిమీద గంప ఎత్తుకొని బాయికాడికి బయల్దేరుతరు. ముంగట రామస్వామి, ఎనుక అజ్జిరవ్వ. రామస్వామి వాడ్కకల్లు ఇంత తాగి సొలుగుకుంట వచ్చినా అజ్జిరవ్వ పరాష్కం ఆడుకుంటనే మొట్టీలు మొత్తినా, రామస్వామి నవ్వుకుంటనే, ''ఇగ సాల్ తియ్యే.. ఎగసెక్కాలు. నేను కొంచెం సొల్గిన కనీ.. కిందవడి ఇజ్జత్ కచ్‌రా చేసుకొని ఎచ్చీర్కం కాలె తియ్యే" అని చెప్పుకుంటడు. ఎన్ని కష్టాలొచ్చినా కలిసి మాట్లాడుకొని ఎల్లదీసుకునే ఉపాయం జేస్తరు.

# సర్పంచ్ నుంచి కేబినెట్ మంత్రి దాకా..

ప్రజా ప్రతినిధిగా..!

ఇక 2001 -2006 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుండి మక్తల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేసి తొలి అవకాశంలోనే గెలుపొందారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అత్యధిక మెజార్టీ సాధించి రికార్డు సృష్టించారు. అంతేకాకుండా అదే సంవత్సరంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. 2006-2011 సంవత్సరంలో స్థానిక సంస్థల మండల పరిషత్ ఎన్నికల్లో దాసర్ పల్లి గ్రామం నుండి ఎంపీటీసీగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో చరిత్ర సృష్టించారు. 2014-2018 సంవత్సరంలో మక్తల్ మండలం నుండి స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్‌పీటీసీగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రంలో జెడ్‌పీటీసీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీ సాధించిన రికార్డు సృష్టించాడు. అలాగే 2014-2018 సంవత్సరం కాలంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికయ్యారు.

రాజకీయ ప్రయాణం..

ఇక 1996-2001 వరకు కాంగ్రెస్ పార్టీ మక్తల్ మండలం ప్రధాన కార్యదర్శిగా, 2001-2006 సంవత్సరం వరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, 2006-2014 సంవత్సరం వరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సెక్రెటరీగా పనిచేశారు. 2018 సంవత్సరం నుండి కృష్ణా జలాల పరిరక్షణ సమితి సభ్యుడుగా కొనసాగారు. 2023 సంవత్సరంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి, మక్తల్ అసెంబ్లీ టికెట్ ఖరారు కావడంతో ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడో యాత్ర మక్తల్ నియోజకవర్గంలో విజయవంతం చేసి రాహుల్ గాంధీతో ప్రశంసలు పొందారు వాకిటి శ్రీహరి.

తెలంగాణ కేబినెట్‌లో చోటు కల్పించడం పట్ల మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. అధిష్టానానికి రుణపడి ఉంటానన్నారు. బీసీ కుల గణన తర్వాత బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో.. తనకు అవకాశం ఇవ్వడం గొప్ప వరంగా భావిస్తున్నానని వాకిటి శ్రీహరి అన్నారు. కాగా, ముదిరాజ్ ముద్దుబిడ్డకు మంత్రివర్గంలో చోటు దక్కడంతో ఆ సామాజిక వర్గం నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అసలైన కార్యకర్తకు, పార్టీని నమ్ముకున్న వారికి మంత్రిగా అవకాశం కల్పించిందని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

## ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం వెనుక తెలుగు మహిళ ఇంజనీర్!

పగుళ్ల రాళ్లు, దాచిన కుహరాలు, అనూహ్య భౌగోళిక పరిస్థితులను ఎదుర్కొంటూ రియల్-టైమ్‌లో డిజైన్‌లను సవరించారు. సీస్మిక్ జోన్‌లో ఉన్న చినాబ్ వంతెన 120 సంవత్సరాల పాటు ఉండేలా, గంటకు 260 కిలో మీటర్ల వేగంతో వచ్చే గాలులు, భూకంపాలను తట్టుకునేలా నిర్మితం కావడంలో స్లోప్ స్టెబిలిటీ, రాక్ యాంకర్స్, ఫౌండేషన్ డిజైన్‌లో ఆమె సలహాలు అమలు చేయడం జరిగింది.

ఎవరీ మాధవి లత ?

ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యెడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, %జేఎన్టీయూ% నుంచి %బీ.టెక్% చేసి, %ఎన్% వరంగల్ నుంచి %ఎం.టెక్% (గోల్డ్ మెడల్), %××% మద్రాస్ నుంచి %పీహెచ్.డి% (2000) పూర్తి చేశారు. 2003 నుంచి %××వాహె%లో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ %స్టెమ్%లో చోటు దక్కించుకున్నారు.

ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (%××వాహె%)లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. %××వాహె%లో మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు.

చినాబ్ వంతెన

చినాబ్ బ్రిడ్జి కాశ్మీర్ లోయలో సంవత్సరం పొడవునా రైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది, శ్రీనగర్-జమ్మూ హైవే ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. సరిహద్దు ప్రాంతాలకు సైనిక లాజిస్టిక్స్‌ను వేగవంతం చేస్తుంది. 359 మీటర్ల ఎత్తుతో (ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎక్కువ), 1.3 కిలోమీటర్ల పొడవుతో, రూ. 1,486 కోట్ల వ్యయంతో నిర్మితమైన ఈ వంతెన భారత రైల్వేల చరిత్రలో కీలక ముందడుగు..ఇంజనీరింగ్ అద్భుతం మాధవి లత 17 ఏళ్ల అంకితభావం, సాంకేతిక నైపుణ్యం ఈ ఇంజనీరింగ్ అద్భుతాన్ని సాకారం చేసింది. మహిళలు %స్టెమ్%లో నాయకత్వం వహించడానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## కాళేశ్వరం ప్రాజెక్టు విమర్శలపై హరీష్‌రావు కౌంటర్

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. ఏడాదికి 10 టీఎంసీలకు మించి వాడుకోలేదని, 38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్లను పక్కన పెట్టి..లక్ష కోట్లు వృధా చేసి కాళేశ్వరం కట్టారని విమర్శించారు.

ఇదిలా ఉండగా, మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలకు హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరంపై దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని, అయినా ఉత్తమ్ అబద్దాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం తమకు అలవాటు లేదన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఇప్పటికైనా గోబెల్స్ ప్రచారం మానుకోవాలన్నారు హరీష్‌రావు.

కాళేశ్వరంతో తెలంగాణకు మేలు జరిగిందని బీఆర్ఎస్ అంటుంటే.. కాళేశ్వరంతో ఉపయోగమే లేదని, పైగా ప్రాణహిత-చేవెళ్ల కట్టకుండా నష్టం చేశారని కాంగ్రెస్ అంటోంది. మొత్తానికి కాళేశ్వరం మంటలు ఇప్పట్లో చల్లారేలా లేవు. కాళేశ్వరం కమిషన్ ముందు హరీశ్, కేసీఆర్ విచారణకు హాజరైన తర్వాత.. ఇంకేం జరుగుతుందోనని ఉత్కంఠగా మారింది.

# తెలంగాణ కేబినెట్ విస్తరణ.. ముగ్గురికీ లక్కీ ఛాన్స్

మాట్లాడారు. డిప్యూటీ స్పీకర్ పదవి దక్కడం గిరిజన జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానని రామచంద్రనాయక్ తెలిపారు. డోర్నకల్ ప్రజలందరికీ కృతజ్ఞతలు చెప్పారు. తనకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సహచర ఎమ్మెల్యేలకు రామచంద్రనాయక్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని రామచంద్రనాయక్ పేర్కొన్నారు.

నేతలకు బుజ్జగింపులు...

ఈసారి తెలంగాణ కేబినెట్ విస్తరణలో కాంగ్రెస్‌లో మంత్రి పదవులు ఆశించి పలువురు నేతలు భంగపడ్డారు. వారిని అగ్రనేతలు బుజ్జగిస్తున్నారు. పదవులు రాలేదని నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసంతృప్తితో ఉన్న నేతలకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్, మహేష్‌గౌడ్, వేం నరేందర్‌రెడ్డి సర్దిచెబుతున్నారు. అయితే మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి నివాసానికి కాంగ్రెస్ పెద్దలు చేరుకున్నారు. మంత్రివర్గ విస్తరణపై సుదర్శన్‌రెడ్డి మొదటి నుంచి ఆశలు పెట్టుకున్నారు. కేబినెట్ విస్తరణలో తనకు అవకాశం రాలేదని అసంతృప్తిలో ఆయన ఉన్నారు. ఎమ్మెల్యే రాజ్‌గోపాల్‌రెడ్డితో సహా ఇతర నేతల ఇళ్లకు మీనాక్షి నటరాజన్, నేతలు వెళ్లారు.

# మాగంటి భౌతికకాయాన్ని చూసి విలపించిన కేసీఆర్

ప్రజానేతగా పేరు.. అంతకు ముందు.. మాగంటి గోపీనాథ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన మరణానికి చింతిస్తూ సంతాపాన్ని ప్రకటించారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. మాగంటిని కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాగంటి మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కాగా గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మాగంటి గోపీనాథ్ ఈనెల 5న గుండెపోటుతో ఇంట్లోనే కుప్పకూలిపోయారు. వెంటనే కుటుంబ సభ్యులు సీపీఆర్ చేయడంతో కాస్త కోలుకున్నారు. అంబులెన్స్‌లో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించే సమయంలో స్పృహ కోల్పోయారు. ఆసుపత్రి వర్గాలు మరోసారి సీపీఆర్ చేయడంతో పల్స్ రేటు పెరిగింది. దీంతో ఆయనను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. కాగా, కేటీఆర్ విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ ఆయన సతీమణి శైలిమ గురువారమే ఆసుపత్రికి వెళ్లారు. శుక్రవారం కూడా ఆమె ఆసుపత్రికి వెళ్లి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. కేటీఆర్ కుమారుడు, మాగంటి కుమారుడు హైదరాబాద్‌లో కలిసి చదువుకోవడం వల్ల రెండు కుటుంబాల మధ్య మైత్రి ఏర్పడింది.

## ప్రజల కథ "నా ఆత్మకథ" సభలో పాల్గొన్న టి జె యు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు

నమస్తే హైదరాబాద్ : ప్రజల కథ "నా ఆత్మకథ"లి హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తక ఆవిష్కరణలో మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఒడిస్సా కంభంపాటి హరిబాబు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుదిల్ల శ్రీధర్ బాబు ఆంధ్రప్రదేశ్ మంత్రులు అలాయ్ బలై మిత్రబృందం జర్నలిస్ట్ మిత్రులతో కలిసి పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## కోట గోపి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 08: జూన్ 10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. ఆదివారం మద్దిరాల మండలం గోరంట్ల గ్రామంలో జరిగిన పార్టీ శాఖ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం కోసం శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తూ పాలన కొనసాగిస్తుందని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత జరిగిన ఆపరేషన్ సింధూర్ ను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటుందని అన్నారు. పెహల్గావ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర కు సంబంధించిన వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని అన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టులపట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాల్లో ఎగుమతి అయిన ధాన్యాన్ని వెల్లులలో దిగుమతి చేసుకోవడం మిల్లర్లు కొర్రీలు పెడుతూ భారీ ఎత్తున తరుగు తీస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున ప్రభుత్వం వెంటనే రైతాంగానికి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని చెప్పారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పోలోజు సైదులు మండల కమిటీ సభ్యులు దీకొండ ఉపేందర్ దీకొండ రంగయ్య బద్దం మల్లారెడ్డి శాఖ కార్యదర్శి కన్నె వీరన్న నాయకులు గంధసిరి ఎల్లయ్య దీకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజాసేవకు అంకితమై పనిచేయాలి -డీఎస్పీ వడ్డే ప్రసన్నకుమార్



నాగారం, నమస్తే హైదరాబాద్: (జూన్ 08) పోలీసులు ప్రజాసేవకు అంకితమై పని చేయాలని ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని నిబద్ధతతో పనిచేసి శాంతి భద్రతల పరిరక్షణకు కషి చేయాలని సూర్యాపేట డీఎస్పీ వడ్డే ప్రసన్న కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజనంలో నేరాలను అరికట్టేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం చేయాలన్నారు. నేరాల నియంత్రణకు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించించారు. అలాగే పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్‌ఐ ఎం.ఐలయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్ల చెరువు తండావాసుల సమస్యలను పరిష్కరించాలి.

## కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి




నమస్తే హైదరాబాద్ ప్రతినిధి జూన్ 08:

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుసుమవారి గూడెం, 8వ వార్డు నల్ల చెరువు తండా వాసుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈరోజు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో తండాను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండావాసులకు వారంలో ఒకరోజే మంచినీళ్లు వస్తున్నాయని, వచ్చిన రోజు కూడా అంతా మురుగునీరే వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైపులు లీకేజీ, డ్రైనేజీ వ్యవస్థ దుర్భరంగా ఉండడం మూలాన ఈ పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. మిషన్ భగీరథ నీరు రాకుండా ఆపేశారని, వారానికి ఒక రోజు వచ్చే నీటితో స్నానం చేస్తే మొత్తం చర్మవ్యాధులు వస్తున్నాయని గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలియజేశారు. డ్రైనేజీ లేకపోవడం వలన ఇళ్ల చుట్టూ మురుగునీరు చేరి, ఈగలు దోమల కాట్లతో ప్రజలు అనేక రకాల చర్మ వ్యాధులకు గురవుతున్నారని ఆయన ఆవేదన చెందారు. జిల్లా కలెక్టర్ గారు, మున్సిపాలిటీ వారు, వెంటనే స్పందించి ఆ గ్రామానికి నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారి దత్తత గ్రామమైన నల్లకుంట తండాలోఈ పరిస్థితి దాపురించడం సిగ్గుచేటు అన్నారు. ఆయన ఈ గ్రామాన్ని దత్తత తీసుకొని ఏం వరగబెట్టారని ప్రశ్నించారు. మున్సిపాలిటీ వారు, ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసినారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, తండావాసులు సైదులు, నగేష్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగాదేవమ్మ పండుగ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 08:తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం గ్రామంలో యాదవుల ఆరాధ్య కులదైవమైన గంగాదేవమ్మ జాతర వేడుకలను యాదవ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి బెరీల మోతలతో ఆటపాటలతో పెద్ద సంఖ్యలో మహిళలు బోనాల సమర్పించారు. ఈ సందర్భంగా యాదవ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు సమర్పించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయోధ్య రాములు, వీరబోయిన జల్ల భిక్షం, ఉప సర్పంచ్ లింగయ్య, జటంగి నాగయ్య, మల్లయ్య, సోమయ్య, నాగయ్య, గంగాధర్, ఖుషి మహేందర్, వెంకట్, బుచ్చయ్య, సందీప్ ,మహేష్, బన్నీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత బహుజనులు భాగస్వాములు కావడం హర్షణీయం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య



నాగారం నమస్తే హైదరాబాద్: (జూన్ 8) కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత బహుజనులు భాగస్వాములు కావడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు.మంత్రి వర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం ముగ్గురికి చోటుకల్పించిందని దళితుల నుండి వివేక్ వెంకటస్వామీకి, అడ్లూరి లక్ష్మణ్ కి, బహుజన వర్గం నుండి వాకిటి శ్రీహరికి ఇవ్వడం హర్షనియమని అన్నారు.అదేవిధంగా మంత్రి వర్గంలో మరో మూడు బెర్తులు ఖాళీగా ఉండడంతో వాటిలో కులం ప్రాతిపదికన కాకుండా 2023 అసెంబ్లీ ఎన్నికలు మరియు 2024 లో జరిగిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రముఖ పాత్ర వహించిన, నిరంతరం అభివృద్ధి కోసం పాటుపడే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపి వేయాలి

## మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మాయిస్టులతో శాంతి చర్చలు జరపాలని బలగాలను వెంటనే ఉపసహరించాలని కోరారు, పాకిస్తాన్ తో చర్చలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం,, మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని నల్ల శ్రీరాములు ప్రశ్నించారు , ఎవరిదైనా ప్రాణమేనాని పోలీసులైన మావోయిస్టులైన ఎవరు చనిపోకూడదని చెప్పారు, ప్రాణ నష్టం నివారించడానికే మావోయిస్టులతో చర్చలు జరపాలని కోరారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు జరిపి, ఆపరేషన్ కగార్ ను నిలిపివేలని డిమాండ్ చేశారు.

# 54 కుటుంబాలున్న తండా అందరికీ ఆదర్శం..!

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కిషన్ తండా గ్రామపంచాయతీ పరిధిలో రెండు మద్యం బెల్టు షాపులు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు మద్యం తాగుతూ గొడవలు చేసుకుంటున్నారు..రోజు రోజుకు కుటుంబాల్లో మద్యం వల్ల తగాదాలు పెరిగిపోతున్నాయి. దీంతో కిషన్ తండా గ్రామస్తులంతా ఒక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు..గత కొంతకాలంగా తండాలో బెల్ట్ షాప్ లు ఏర్పాటు చేయడంతో యువత మద్యంకు బానిసై ప్రాణాలు కోల్పోతున్నారని, మద్యం తాగి కుటుంబాల్లో గొడవలు ప్రారంభమవుతున్నాయని, ఎలాంటి పనులు చేయకుండా మద్యంకు బానిసగా మారుతున్నారని, గ్రామస్తులంతా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో మద్యపానం నిషేధం అమలు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు.. తమ గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మిన,తాగిన లక్ష రూపాయల జరిమానా విధిస్తామని పేర్కొన్నారు..మద్యం అమ్మిన వారిని పట్టిస్తే వారికి పారితోషకం అందిస్తామని పేర్కొన్నారు.మద్యం విక్రయించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులకు కు వినతిపత్రం సమర్పించారు

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డ్ ల పంపిణీ






**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు కూకట్ పల్లి నియోజకవర్గం లో పార్టీ క్రియాశీలక సభ్యత్వము నమోదు చేయించిన వాలంటరీలకు జన సైనికులకు , వీర మహిళలకు సభ్యత్వ ఐడి కార్డులను కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్మమ్మారెడ్డి ప్రేమకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు ఐదు లక్షల చొప్పున అందించి వారి కుటుంబాలకు భరోసానిచ్చిన అధినేత పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలుపుతూ ఇటువంటి 5 లక్షలు ఇచ్చే ఆలోచన ఏ రాజకీయ పార్టీలో లేదని కేవలం జనసేన పార్టీలోనే ఉందని అన్నారు . కూకట్ పల్లి నియోజకవర్గం లో 3000 పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలను నమోదు చేయించిన వాలంటీరులను అభినందిస్తూ రాబోయే రోజులలో జనసేన పార్టీ అధ్యక్షుడు ఆశయాలను మరియు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి డివిజన్ కి 3000 పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలు చేయించి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యత్వము నమోదు చేయించిన వాలంటరీలు కొల్లా శంకర్ , సలాది శంకర్, దొరబాబు (వెంకట్), పోలే బోయిన శ్రీనివాస్, మత్తి శ్రీనివాస్, ప్రభు చైతన్య, పులగం సుబ్బు , భూ శంకర్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పాదం సూర్యా, పుష్పలత జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం



**సూర్యాపేట జిల్లా తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపాలిటీ చెందిన ఉప్పునూతల లక్ష్మణ్ సతీమణి ఉప్పునూతల మౌనిక మరణించగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి తమ మిత్రునికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన టెన్త్ క్లాస్ మిత్రులు. ఈ కార్యక్రమంలో బొబ్బల మహేష్ ,రాధారపు సోమేశ్, భూతాల రాంబాబు, పోతరాజు కృష్ణ, వీరభద్రం, సిహెచ్ సోమయ్య శ్రావణి, స్వాతి ,బాబు ,ఉపేంద్ర సోమరాజు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలువలు తీసేవారు లేరు...

రెండున్నర లక్షల జనాభా ఉన్న రామగుండంలో పారిశుధ్యానికే యేటా రూ.12 కోట్లు వెచ్చిస్తున్నారు. అది కూడా కార్పొరేషన్ విస్తీర్ణంలోని 60శాతం ప్రాంతానికే కార్పొరేషన్ సేవలం దిస్తుంది. ఈ ప్రాంతంలో కూడా నిర్వహణ సరిగా లేక పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడ చూసినా చెత్తకుప్పలు, కాలువల్లో చెత్త పేరుకుపోయి దుర్గం ధంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారిస్తున్నామని అధికార యంత్రాం గం చెబుతున్నా సమీక్షలకు, సమావేశాలకే పరిమితమ వుతుంది. క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులు గమనిం చకపోవడం, కార్యాచరణ అమలు చేయకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడే అన్న రీతిలో ఉంది. ఎమ్మెల్యేనే స్వయంగా పారిశుధ్యంపై అసంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా వారం రోజుల్లో మెరుగుపడకపోతే ప్రభుత్వ పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు.

# కాటమ రాయుడుగా కొండల నారసింహుడుగా వెలసిన కదిరి కొండకు గిరి ప్రదక్షిణ చేసిన శ్రీ వారి భక్తులు

**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో ప్రహ్లాద సమేతంగా వెలసిన నవ నారసింహ స్వామి క్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి క్షేత్రం. శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం రోజున కదిరి పట్టణానికి 5 కిలోమీటర్లు దూరంలో కుమ్మర వాండ్ల పల్లి గ్రామంలో చెంచు లక్ష్మి సమేతంగా శ్రీ కొండల లక్ష్మీ నారసింహుడుగా కొండల రాయుడుగా ఖాద్రీ కొండపై మొదటగా పాదం మోపారని ప్రహ్లాదుడు, సప్త ఋషులు , సకల దేవతలు శ్రీ వారిని ప్రార్థించడం వల్ల ఈ ప్రదేశంలో శ్రీ వారు ఖాద్రీ నృసింహుడుగా ఇదే పర్వతంపై వెలిశారని ఖా అనగా 'విష్ణుపాదం అద్రి అనగా పర్వతం అని అందుకే ఈ కొండకి స్తోత్రాద్రి అనే పేరు వచ్చిందని ప్రతీతి. ఇంతటి మహత్యం కలిగిన కదిరి కొండకి ప్రతినెలా స్వాతి నక్షత్రం రోజున శ్రీ వారి భక్తులు పెద్దయెత్తున గిరిప్రదక్షిణ చేపట్టడం జరుగుతోంది. ఈ క్రమంలోనే నేడు స్వాతి నక్షత్రం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలనుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శ్రీ వారి ఆలయం వద్దకు చేరుకొని పాదయాత్రగా బయలుదేరిన అనంతరం ఆలయ అర్చకులు స్తోత్రాద్రికి పూజలు నిర్వహించి శ్రీ స్వామి వారి ఆశీస్సులతో ఖాద్రీ గిరిప్రదక్షిణ చేశారు. గిరిప్రదక్షిణ చేస్తున్న శ్రీ వారి భక్తులకు ఆలయ అధికారులు శ్రీ స్వామి వారి ప్రసాద




వితరణ చేశారు. శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహా సేవా సమితి తరపున పానకం,మజ్జిగ,మంచి నీటి పంపిణీ, వాసవీ మహిళా సంఘం మరియు కుమ్మర వాండ్ల పల్లి గ్రామ ప్రజలు భక్తులకు అల్పాహారం సదుపాయం కల్పించారు. శ్రీ వారి గిరిప్రదక్షిణలో మహిళలు , చిన్నారులు , వృద్దులు , యువకులు , పట్టణ ప్రజలు పెద్దయెత్తున పాల్గొని ఆ శ్రీ వారి కృపకు పాత్రులు అయ్యారు. ఇదే విధంగా ప్రతినెలా శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణ ఉంటుందని ప్రతి భక్తుడూ పాల్గొనాలని ఆ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు పొందాలని శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు తెలిపారు.


# రాష్ట్ర ప్రధమ మహాసభలను జయప్రదం చేయండి



**నమస్తే హైదరాబాద్ :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ)జూన్ 21, 22 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ లో నేడు జరిగిన టియుసిఐ తొర్రూర్ ఏరియా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది వివిధ రంగాల కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న టి యు సి ఐ తన మహాసభలు జరుపుకునే క్రమంలో భాగంగా నిజామాబాదులో రాష్ట్ర మహాసభలు జరుపుకుంటుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల నూతన లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చాయని ఫలితంగా కోట్లాదిమంది కార్మికులకు సర్వహక్కులు కోల్పోయి కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరల ప్రభావంతో చాలీచాలని జీతాలతో జీవిస్తున్న అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు వచ్చినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 73 కనీస వేతనాలు జీవులను విడుదల చేయకుండా యజమానులకు అనుకూలంగా ఉంటున్నారని ఆరోపించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించి గెజిట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ 21,22 తేదీల్లో జరిగే టీ యు సి ఐ రాష్ట్ర మహాసభలకు 30 జిల్లాల ప్రతినిధులు హాజరు కానున్నారని రవి తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో టియుసిఐ తొర్రూర్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం పుల్లయ్య ఎండి షరీఫ్ తో పాటు ఏరియా కమిటీ నాయకులు పాడియా బీకు, అర్వపల్లి వెంకన్న గుండాల సోమ నరసయ్య, వడ్లకొండ లక్ష్మయ్య, మాచర్ల మురళి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# చేప ప్రసాదం అంటే ఏమిటో తెలుసా..? మొదట్లో ఎక్కడ పంపిణీ చేసేవారంటే..

మృగశిర కార్తె.. జ్యోతిశాస్త్రం ప్రకారం సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే సమయాన్నే మృగశిర కార్తె అంటారు. తెలుగు ప్రజలు ఈ రోజును ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ కాలంలో వర్షాలు మొదలై, వాతావరణం చల్లబడుతుంది. రైతులు ఈ సమయంలో పొలాలు దున్ని, పంటలు వేయడం ప్రారంభిస్తారు. అయితే మృగశిర కార్తె అనగానే చాలా మందికి హైదరాబాద్‌లో బత్తిన వంశస్థులు పంపిణీ చేసే చేప ప్రసాదం గుర్తుకువస్తుంది. చేప ప్రసాదం తినడం వల్ల ఆస్తమా, ఉబ్బసం వంటి రోగాలు నయమవుతాయని గత కొన్నేళ్లుగా ప్రజలు నమ్ముతూ వస్తున్నారు. అంతేకాదు.. ప్రతి ఏటా చేప మందు కోసం వచ్చే రోగుల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. దీంతో జీహెచ్ఎంసీ, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ఏర్పాట్లు, సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. చేప మందు కోసం వచ్చే వారికి కావాల్సిన అల్పాహారం, భోజనం, తాగునీరు సమకూరుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు వస్తారు. రవాణా సమస్యలు రాకుండా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తారు. రోగులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. చేప మందు పంపిణీకి ప్రత్యేక సిబ్బందిని నియమిస్తారు. అయితే, ఇంతకీ ఈ చేప



ప్రసాదం అంటే ఏంటో తెలుసా..? చేప ప్రసాదం అనేది ప్రత్యేకంగా తయారు చేయబడిన ఒక మందు. ఆస్తమా, ఉబ్బసం, దగ్గుదమ్ము వంటి శ్వాసకోశ సమస్యలకు బత్తిని సోదరులు ప్రత్యేకంగా తయారు చేసి, ఉచితంగా బాధితులకు పంపిణీ చేస్తారు. ఇందులో కొర్రమీను చేపలు, బెల్లం, మూలికలు ఉంటాయని సమాచారం. 170 ఏళ్ల నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోంది. కాగా, మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ ఏడాది జూన్ 8, 9 తేదీల్లో ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే, గతంలో హైదరాబాద్‌లోని పాతబస్తీలో మొదట్లో ఈ చేప మందు పంపిణీ చేసేవారట. భద్రతా కారణాల వల్ల దీనిని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు మార్చారు. రోగులు ఒకటి రెండు రోజుల ముందుగానే గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడ స్టాల్స్‌లో కొర్రమీను చేప పిల్లలను విక్రయిస్తారు. చేప ప్రసాదం కోసం డబ్బులిచ్చి చేప పిల్లలను కొనుగోలు చేస్తే సరిపోతుంది. ఈ ప్రసాదం ఆస్తమా, శ్వాసకోశ సమస్యలకు ఉపశమనం కలిగిస్తుందని నమ్ముతారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న బి ఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ నీలం పద్మ



**నమస్తే హైదరాబాద్ :** నిన్నగొంగడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై మాట్లాడిన తీరును ఖండిస్తూ మీరు ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు ఒక్క రోజైనా ఆలేరు అభివృద్ధిపై మీ ముఖ్యమంత్రి తో మీరు మాట్లాడినారా? మా ఎమ్మెల్యే ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని 36 సార్లు కలిసి ఆలేరు అభివృద్ధి కీ కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తుంటే హర్షించేది పోయి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత పది ఏళ్ల మీ పరిపాలనలో మీ సొంత ఆస్తులు,వ్యాపారాలు పెంచుకున్నారే తప్ప ఆలేరు అభివృద్ధిపై ఏరోజు దృష్టి పెట్టలేదు .గంధ మల్ల ప్రాజెక్టు మీరు సాంక్షన్ చేస్తే , గత పది ఏళ్ల నుండి కట్టకుండా ఏం చేసింద్రు ఆలేరు ప్రజలకు తెలపాలి.పక్కన ఉన్న భువనగిరి ఎమ్మెల్యే బస్వాపూర్ ప్రాజెక్ట్ తెచ్చుకున్నారు, ఆ సోయి కూడా నీకు లేదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన ఇలాకాలోని కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ఎట్ల పూర్తయినాయి. నీ అసమర్థత చేతగానితనం వల్ల ఆలేరు అభివృద్ధికి నోచుకోలేదు. మెడికల్ కాలేజ్ మీ హయాంలో సాంక్షన్ చేసాం అంటున్నారు .మరి ల్యాండ్ కేటాయించినట్లు జీవో చూపిస్తారా. మా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈనెల మూడో తారీఖున దాతర పెల్లి సర్వేనెంబర్ 92లో 20 ఎకరాలు ల్యాండ్ కేటాయించి మెడికల్ కాలేజ్ పనులు ప్రారంభించడానికి జీవో తేప్పించారు. మీ చేతగాని పాలనలో పక్క జిల్లాల్లో జనగామ, సూర్యాపేట, నల్గొండ లలో మెడికల్ కాలేజీలు పూర్తయితే కనీసం మీరు భూమి కేటాయించిన పాపాన పోలేదు. పదవి అడ్డం పెట్టుకొని ఎంతసేపటికి మీ ఆస్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పెంచుకున్నారే తప్ప ఆలేరు అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు.మా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య అహర్నిశలు కృషి చేసి, ముఖ్యమంత్రిని మంత్రులను ఒప్పించి సుమారు 1500 వందలకోట్ల పనులకు జీవోలు ఇప్పించి తన పుట్టినరోజును ఆలేరుకి పండుగ రోజు చేశారు. మీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వాసాల మరిని,బంగారు వాసాలమర్రి చేస్తానని చెప్పి ఇండ్లన్నీ కులగొట్టి విధ్వంసం చేస్తే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్నటి రోజున తాసిల్దార్,ఆర్డీవో గార్లతో సర్వే చేయించి అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిజమైన బంగారు వాసాలమర్రి చేయబోతున్నారు.యాదగిరిగుట్ట అభివృద్ధి పైన కూడా మీకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదు, మా ఎమ్మెల్యే వచ్చిన తర్వాత భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు. ఆటో సౌకర్యం. కొబ్బరికాయలు కొట్టుడు .కొండపైన నిద్రించడం కల్పించారు, కనీసం మీ పదేళ్ల అసమర్ధత పాలనలో మూటకొండూరు మండలంలో ఎందుకు ప్రభుత్వ భవనాలు కట్టలేదు.మా %మీరూ% వచ్చే పది తరాలకు ఉపయోగపడే విధంగా కొలనుపాక, కాల్వపల్లి గ్రామాల్లో హై లెవెల్ బ్రిడ్జిలు 15కోట్లతో సాంక్షన్ చేయించారు.మా ఎమ్మెల్యే గారు చేసే మంచి పనులు చూసి ఓర్వలేక అక్కస్తో మాట్లాడుతున్నారని నీలం పద్మ వెంకటస్వామి హెచ్చరించారు.

## కొలనుపాకలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాకలో 2000-2001 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సత్కరించారు. నాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి, వీరారెడ్డి, సుజాత, విజయలక్ష్మి, పూర్వ విద్యార్థులు పార్వతి విజయ, తుపాకుల భాగ్యలక్ష్మి, దూడల సోములు, మిట్టపల్లి పాండు,భీమ గాని వెంకటేష్, అమృతం బాలరాజు, బాధిని రామకృష్ణ, కాశెట్టి కిరణ్, బొమ్మెన భాస్కర్, జంగా సురేష్, నోముల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలు, తప్పుడు ఆరోపణలు

**నమస్తే హైదరాబాద్ :** .ఆలేరు నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ముఖ్యఅతిథిగా భారీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ జరిగింది అని ఓర్చుకోలేక 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధి మొన్న జూన్ ఆరో తారీఖున ఆయన జన్మదినం సందర్భంగా పిలిపించుకొని ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్లతో అభివృద్ధి పనులను తీసుకొచ్చి నియోజకవర్గ ప్రజలకు పుట్టినరోజు కానుకగా ఒక్క 18 నెలలలోనే మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సాధించారు. తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో ఏ నియోజకవర్గం లోనైనా మీరు చేయలేని అభివృద్ధిని మన ఎమ్మెల్యే చేస్తున్నందుకు జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలు, తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు

తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదు 10 ఏళ్లలో మీరు దోచుకున్న తెలంగాణ రాష్ట్ర సొమ్ము మొత్తం మీ నాయకుల దగ్గరనే ఉంది మీలాగా జేబులు, ఫామ్ హౌస్ లో నింపుకోనికి అధికారంలోకి రాలేదు. బంగారు తెలంగాణ అని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన మీ నాయకుడు కెసిఆర్ ఆయన బాటలో నడుస్తున్న మీరు మీవల్ల రాష్ట్రానికి గాని ఆలేరు నియోజకవర్గానికి గాని ఎలాంటి ఉపయోగం లేదు మీతో కూడా ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు. మీరు గత పది ఏళ్ల పాలనలో శిలాఫలకాలు వేయనీకే సరిపోయింది మీరు అభివృద్ధి చేయడంలో ఫెయిలయ్యారు మీలాగా ఎలక్షన్ల ముందు మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్ పార్టీ నైజం కాదు మా చరిత్రలోనే లేదు ముమ్మాటికి మాది ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది




తప్పుడు జీవోలతో ప్రజలను గవర్నమెంట్ను తప్పుదోవ పట్టించిన మీరు మా నాయకుల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుంది.50 వేల ఓట్ల మెజారిటీతో మిమ్మల్ని ఓడగొట్టి ఇంట్లో కూర్చోపెట్టిన గాని మీకు బుద్ధి రాలేదు . రాబోవు ఎన్నికల్లో ప్రజలు మా ఎమ్మెల్యేని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకొని అభివృద్ధి వైపే ప్రజలు నిలబడి మీకు తగిన బుద్ధి చెబుతారు.

గతంలో బహిరంగంగా మీరు మన నియోజకవర్గానికి తలాపున ఉన్న తపస్పల్లి రిజర్వాయర్ నుండి హరీష్ రావు తన నియోజకవర్గానికి మన నీళ్లు తీసుకుపోతురని దద్దమ్మ లాగా సూర్యాపేట బహిరంగ సభలో బహిరంగంగా అందర ముందు ఒప్పుకొని హరీష్ రావుకు తన నియోజకవర్గం పై ఉన్న ప్రేమను చాటుకుంటే మీరు మన నియోజకవర్గం మీద ప్రేమ లేదని మీ నోటితోటి చాటి చెప్పారు రానున్న మూడు సంవత్సరాలలో గంధ మల్ల రిజర్వాయర్ ను పూర్తి చేసి దాదాపు 50 లక్షల ఎకరాలకు సాగునీరు త్రాగునీరు అందించి ఆలేరు చరిత్రలోనే ఎప్పటికి చిరస్థాయి శాసనసభ్యులుగా బీర్ల ఐలన్న నిలిచిపోవడం ఖాయం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షతన ఎంఏఏజాజ్, మండల అధ్యక్షులు కోంద్రోజు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగుముల సాగర్ రెడ్డి, బీజన భాస్కర్, చిలుకు కిష్టయ్య జట్ట సిద్ధులు, ఎగిడి మల్లయ్య యూత్ నాయకులు ఊటుకూరు సురేష్ , గాజుల దశరథ, దూడల రాజశేఖర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం

**నమస్తే హైదరాబాద్ :** .యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ హరికృష్ణ శనివారం తెలిపారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఐటిఐ తెలంగాణ ఇన్ సైట్ లో నమోదు చేసుకోవాలన్నారు.



ఐటీఐలో 216, ఏ టి సిలో 172 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇతర వివరాలకు 9866843920 నంబర్ను సంప్రదించాలని కోరారు.

## ఆపరేషన్ కగార్ తో దేశంలో అసమానతలు తొలగిపోతాయా?



**నమస్తే హైదరాబాద్ :** . ఆపరేషన్ కగార్ తో దేశంలో అసమానతలు తొలగిపోతాయా అని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జూన్ 14 న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, జరిగిన ఛత్తీస్ గడ్ దండకారణ్యం లో జరుపుతున్న మారణహోమాన్ని ఆపాలని,మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ జూన్ 14 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆలేరు లో పత్రిక ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,కోట్లాది రూపాయల విలువైన అటవీ ఖనిజ సంపదపై బడా కార్పోరేట్లకు,సామ్రాజ్యవాదులకు కాకుండా దేశ ప్రజలకే హక్కు ఉంటుందని చెప్పే దమ్ము మోడీ బీ జే పీ ప్రభుత్వానికి ఉందా అని అడిగారు.

భారత్,పాక్ యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆపేసాడు.మోడీ మౌనంగా ఉన్నాడు.దేశ సార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టాడు.మరి దేశ పౌరులు అయినట్టి ఆదివాసీలు, మావోయిస్టుల పై ఆపరేషన్ కగార్ విషయంలో నీ మొండి పట్టుదల ఎందుకు అని జనార్ధన్ విమర్శించారు.

ఇప్పటికే దేశ వ్యాప్తంగా,ప్రపంచంలో అనేక చోట్ల ఆపరేషన్ కగార్ ను ఆపాలని కమ్యూనిస్టులు, విప్లవకారులు,మేధావులు,ప్రగతిశీల,ప్రజాస్వామ్య వాదులు కోరుతావుంటే,నిరసనలు,ఆందోళనలు చేస్తా ఉంటే ఏమాత్రం పట్టించుకోకుండా రక్తం రుచి మరిగిన పులిలా ఆదివాసీలను, మావోయిస్టులను,ప్రజలను ప్రాణాలతో పట్టుకొని చిత్ర హింసలకు గురి చేస్తూ కాల్చిచంపి ఎదురు కాల్పులని చెప్పడం మోడీ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ఆధిపత్యం,దోపిడీ,పీడన, అప్రజాస్వామిక పాలన కొంత కాలమేనని గుర్తుంటే మంచిదని,లేనట్లయితే ఇలాగే ప్రజా హంతక పాలననే కొనసాగిస్తామని అనుకుంటే ప్రజలు తిరుగుబాటు చేయకతప్పదని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జూన్ 14 ఉదయం 11 గంటలకు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మానవత్వాన్ని చాటుకున్న కోళ్లపడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంగెం భాస్కర్ గౌడ్.



**నమస్తే హైదరాబాద్ :** కోళ్లపడకల్ గ్రామానికి చెందిన పంచాయతీ సభ్యుడు మరియు ట్రాక్టర్ సీనియర్ డ్రైవర్ బైండ్ల రాజు అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు ఉదయం పరమపదించారు.ఈ విషాద వార్త తెలిసిన వెంటనే కోళ్లపడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగెం భాస్కర్ గౌడ్ రాజు నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు.తరువాత ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం నూరిపోస్తూ రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత రెడ్డి,మాజీ సర్పంచ్ యాదయ్య,పైలాన్ కృష్ణ,రాష్ట్ర నాయకులు నందిగామ నర్సింహ,ఇందిరమ్మ కమిటీ చైర్మన్ చేపంగి ప్రవీణ్,అర్జున్,కృష్ణ,యువజన నాయకులు కె.రాజశేఖర్, కె.రాజు, నర్సింహ,మల్లేష్, ఆంజనేయులు,మల్లేష్,శ్రీకాంత్,ప్రకాష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు .

### శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతర కృషి అల్లాదుర్గం ఎస్ ఐ డి శంకర్




**నమస్తే హైదరాబాద్ :**
రోడ్డుప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటామని అల్లాదుర్గం ఎస్సై డీ శంకర్ తెలిపారు . ముఖ్యంగా 161 జాతీయ రహదారి పై ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన.చోదకులు అతివేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలుంటాయన్నారు అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందన్నారు . మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామన్నారు . నెంబర్ ప్లేట్ లేని వాహనాలు తిరుగుతే చర్యలు తీసుకుంటున్నారు . శాంతి భద్రతల పరిరక్షలో భాగంగా నిరంతరం గస్తీ ఉంటుందన్నారు .రాత్రుల్లో అనవసరంగా గుంపులు కట్టి తిరుగుతే చర్యలు తప్పవన్నారు . అల్లాదుర్గం లో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతర పర్యవేక్షణ తో తన వంతు కృషి చేస్తానన్నారు . ముఖ్యంగా అల్లాదుర్గం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల పై వాహనాలు నిలిపితే చర్యలు తీసుకుంటామన్నారు.

## గరుకు స్తంభము ప్రతిష్టాపన



**నమస్తే హైదరాబాద్ :** స్వాతి నక్షత్ర శుభ సందర్భంగా గరుకు స్తంభము వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ గోశాల వద్ద స్వాతి నక్షత్ర శుభ సందర్భంగా " గరుకు స్తంభము" ఆలయ పూజారి తివారి ఆధ్వర్యంలో ప్రతిష్టాపన జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రెటరీ దిడ్డి సత్యం గురుస్వామి, ట్రెజరర్ శ్యాంసుందర్, ఘటాన్ని క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య ,సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పద్మాల ప్రభాకర్, ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్ ,జోన్ చైర్మన్ పోకల సోమన్న సభ్యులు జిల్లా విద్యాసాగర్ పబ్బా వెంకటపతి రాజు సముద్రాల వివేక్ కొడితల నాగరాజు రెడ్ క్రాస్ డైరెక్టర్ కుకుటప్ చంద్రశేఖర్ ఆర్ఎస్ గార్లపాటి నాగరాజు తన్నీరు శ్రీనివాస్ గోశాల ఇన్చార్జ్ నరసింహ తదితరులు పాల్గొని కార్యక్రమము దిగ్విజయంగా జరిగినది.

## మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకుల గల్లంతు!

హైదరాబాద్, జూన్ 8: ఈత సరదా ఆరుగురి యువకుల నిండు ప్రాణాలు బలి తీసుకుంది. అందరూ 20 ఏళ్లలోపు వారే. బంధువుల ఇంట శుభకార్యానికి వెళ్లి.. సరదాగా గోదావరిలో స్నానానికి వెళ్లారు. స్నానం చేసేందుకు నదిలో దిగగా.. ఒకరి తర్వాత ఒకరుగా ఆరుగురూ చూస్తుండగానే గుంతలో కూరుకుపోయి గల్లంతయ్యారు. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం మేడిగడ్డ బ్యారేజ్ ఎగువ ప్రాంతంలో శనివారం (జూన్ 7) చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లికి చెందిన గొలుకొండ మల్లయ్య ఇంట రెండు రోజుల కిందట పెళ్లి సంబరం జరిగింది. బంధుమిత్రులు బాగానే వచ్చారు. అయితే వారిలో ఎనిమిది మంది శనివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో సరదాగా స్నానం చేసేందుకు మేడిగడ్డ వద్ద ఉన్న గోదావరి నదిలో దిగారు. అందులో తొలుత ఓ యువకుడు దిగగా.. కాసేపటికే మునిగిపోవడం ప్రారంభించాడు. గమనించిన అతని సోదరుడు కాపాడేందుకు యత్నించి అతడూ మునిగిపోయాడు. అలా ఒకరి తర్వాత ఒకరుగా మొత్తం ఆరుగురు నదిలో గల్లంతయ్యారు. బాధితులను అంబట్‌పల్లికి చెందిన మధుసూదన్ (18), శివమనోజ్ (15), రజిత్ (13), కర్ణాల సాగర్ (16)తో పాటు కోరకుంట్ల వాసి రామ్‌చరణ్ (17), స్తంభంపల్లి వాసి రాహుల్ (19)గా గుర్తించారు. గోదావరిలో గల్లంతైన ఈ ఆరుగురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదం నుంచి పట్టి శివమణి ప్రాణాలతో బయటపడ్డాడు. వీరు నది వద్దకు చేర్చి ఆటోను నదికి దగ్గర్లో నిలిపి వస్తున్న పట్టి వెంకటస్వామి కళ్లముందే ఆయన ఇద్దరు కుమారులు మధుసూదన్, మనోజ్‌లు నీళ్లలో గల్లంతయ్యారు. యువకుల ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. గాలిస్తున్నారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాల సాయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

## 1987-88 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

### విద్య బుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం.
### 37 సంవత్సరాల క్రితం స్మృతులను జ్ఞాపకాలను నెమరవేసుకున్న విద్యార్థులు.
### పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోల ప్రదానం.




**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 పదోవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బోమ్మలరామరం మండలం మర్యాల గ్రామంలో ఇదే బ్యాచ్ కు చెందిన గుండు ముత్తయ్య గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయన అధ్యక్షతన నడుమ ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని మర్యాల గ్రామ మాజీ సర్పంచ్ చీర శ్రీశైలం నేతృత్వంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 37 సంవత్సరాల తరువాత ఒకచోట చేరి గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఇలాంటి సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వారు చదువుకునే రోజుల్లో గడిపిన రోజులను గుర్తు చేసుకుని నెమర వేసుకోవడంతో పాటు ఒకరినొకరు ఆప్యాయతల మధ్య పరిచయం చేసుకోవడం జరిగింది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. 1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోళ్లను అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనాలను యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యంగా ఆ గ్రామ విద్యార్థినిలు భరతనాట్యం , కూచి పూడి , కథకళి వంటి కార్యక్రమాలు పూర్వ విద్యార్థులను ఆకర్షించాయన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులందరు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , యాదగిరిగుట్ట దేవస్థానం ఏఈవో జీ రఘు , ఎల్ఐసి ఏజెంట్ ఆర్ వెంకటయ్య , కోట చంద్రమౌళి (సీఎం) , సత్తిరెడ్డి , శశినాద్ , ఆర్ శ్రీనివాస్ , షిక్కా గణేష్ , పూర్వ విద్యార్థినిలు నీలిమ (యుఎస్ఐ) , ఉమా కాత్యాయని , శ్రీలత , రాధిక , వసుధ , గురువులు విద్యావతి అందాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించిన అధికారులు

**నమస్తే హైదరాబాద్ :** శనివారం రోజున గ్రామపంచాయతీ తుక్కాపురంలో ఉదయం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయురాలు , గ్రామస్థుల సమక్షములో గ్రామసభ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో. అందరూ కలిసి మన ఊరిలోని పిల్లలు అందరూ ప్రైవేట్ పాఠశాలలకి వెళ్లకుండా మన ఊరిలోని ప్రభుత్వ పాఠశాల లో చదవాలని,దానికి అందరం కలిసి కృషి చేయాలని తీర్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకు అధిక మార్కులు వచ్చాయని అందువల్ల గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అక్కడ ఆడుకోవడానికి ఆట వస్తువులు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు పిల్లలకు ఉన్నాయని తెలియజేశారు అదేవిధంగా పదవ తరగతిలో అధిక మార్పులు సాధించినటువంటి గడ్డం సోను, గాదె



రాఘవ లను శాలువాతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, కార్యదర్శి స్కూలు ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగమే నేటి ఫలాలు.

### వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం .
### సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ



**నమస్తే హైదరాబాద్ :**
ఎందరో కమ్యూనిస్టుల త్యాగ ఫలితంగానే వచ్చిన ఫలాలు నేడు ప్రజలు అనుభవిస్తున్నారని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లామని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ తెలిపారు. ఆదివారం సిపిఎం మాజీ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ కొలుపుల మల్లేశం 35 వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ లో ఉన్న ఆయన స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ఆ పోరాటాల జండాలు నేటి యువత భుజాన మొయ్యాలని కోరారు.
కమ్యూనిస్టులు చేసిన పోరాట ఫలితంగానే విద్య వైద్యము, ఆరోగ్యం, సంక్షేమ పథకాలు ప్రజలవంతకు వచ్చాయన్నారు. వ్యక్తిగత అభివృద్ధి కోసం కాకుండా సమాజాభివృద్ధి కోసం కమ్యూనిస్టులు పనిచేస్తారని తెలిపారు. భువనగిరి పట్టణంలో సిపిఎం, ప్రజా సంఘాలు ఏర్పాటులో ఆయన పాత్ర అమోఘమైనదన్నారు. కొలుపుల మల్లేశం మతము, కులము అతీతంగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. అంటరానితనం వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు గార్లపాటి జగ్గయ్య నగర్ లో లోని స్థలంలో ఎర్రజెండాలు పాతి పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించారన్నారు. అతను అమరుడై 35 సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రజలలో ఆయన చిరస్మరణీయుడుగా నిలిచారన్నారు. ప్రజల అభివృద్ధి కోసం మనమంతా నిరంతరం పని చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు నాయకులు పడగెం కిషన్, వల్దాస్ అంజయ్య, ఆరే విజయ్, నరాల నరసింహ, తంబు వంశీ, అజయ్ సింగ్, బండి చందు పాల్గొన్నారు.

# ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం... మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**నమస్తే హైదరాబాద్ ;** పోకూరి మాల్యాద్రి ,మండలంలో 2.20 కోట్ల రూపాయల నాబార్డ్ నిధులతో నిర్మించిన నూతన బిటి రోడ్డును దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తో కలిసి ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కొండ దిగువ భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి జరిగిన భూమి పూజా కార్యకామానికి హాజరయ్యారు. అనంతరం కొండ పైన నూతనంగా నిర్మించిన అతిథి గృహాన్ని ఆయన ప్రారంభించారు.

ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆలయ అధికారులతో కలిసి సమీక్షించారు.మాలకొండ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అందించే ప్రసాదాలు , అన్నదాన సత్రంలో నాణ్యమైన భోజనాన్ని అందించేలా చూడాలని అన్నదానం నాణ్యతలో పొరపాట్లు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు తెలియజేశారు. కొండపై అందుతున్న సదుపాయాల గురించి భక్తులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అక్కడే భక్తులతో కలిసి వారి తోపాటు దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్ భోజనం చేశారు.అన్నదాన సత్రంలో ప్రస్తుతం ఒకేసారి 300 మంది భక్తులు భోజనం చేసే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారని త్వరలో ఒకేసారి 1000 మంది భక్తులు భోజనం చేసేందుకు అనుకూలంగా అభివృద్ధి చర్యలను చేపడతామనితెలియజేశారు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి కొండపైకి వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఖచ్చితంగా రెండో ఘాట్ రోడ్ నిర్మాణాన్ని నిర్మిస్తామని తెలియజేశారు.

ముందుగాఆలయానికి వచ్చిన ఇరువురుకువేద పండితులు ఆలయ అధికారులు పూర్ణకుంభం, మేళ తాళాలతో ఘనస్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం వేద పండితులను వారికి తీర్థప్రసాదాల అందజేశారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్రరావు, అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి , మాలకొండ ఆలయ ఈవో సాగర్ బాబు అంకమ్మ తల్లి దేవస్థానం ఈవో కార్తీక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఒంగోలు జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గ బిజెపి సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు, ఉన్నం భాస్కరరావు పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, కండ్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, కొడాలి కోటేశ్వరరావు, అల్లం వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, మద్దసాని కృష్ణ, కూనం నరేంద్ర, గడ్డం మాలకొండయ్య, కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోంపల్లి మనోహర్, అడపా రంగయ్య, వలేటి నరసింహ చుండూరి శ్రీనివాసరావు ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ. కొత్తూరి వెంకట సుధాకర్, చక్క కేశవ, కామినేని అశోక్, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరు శైలజ, జొన్నలగడ్డ రమణమ్మ, వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రావినూతలలో పర్యటించిన బిసి సెల్ అధ్యక్షులు



**నమస్తే హైదరాబాద్ :**
రావినూతల గ్రామంలో వైయస్సార్ పార్టీ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గోలి రమణబాబు శనివారం పర్యటించారు. గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త కేమ కనకయ్య కోడలు మృతి చెందిన నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి ఆమెకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అధైర్య పడవద్దని నిబ్బరంగా ఉండాలని రమణ బాబు సూచించారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు రవణ బాబు తెలియజేశారు. అనంతరం కొద్దిగా సేపు కార్యకర్తలతో మాట్లాడారు.

# ఫ్రెండ్లీ పోలీస్ హుజూర్ నగర్ ఎస్ ఐ జి ముత్తయ్య




**క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ ఇంచార్జ్ షేక్ మీరా జూన్ 07** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం మిర్యాలగూడెం రోడ్లో మిల్లులు వద్ద శనివారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులకు రోడ్ పక్కనే ఉన్న పెద్ద చెట్టు విరిగి రోడ్ మీద పడగా వాహనదారులకు ఇబ్బంది అయ్యి ప్రమాదాలు జరిగే సూచన ఉండటంతో హుజూర్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్య కు సమాచారం అందగానే తక్షణమే ఇతర అధికార సిబ్బందితో కలిసి వెళ్ళి స్వయంగా వారే చెట్టుని పక్కకి తీసి సమస్యని పరిష్కరించడం జరిగినది.. తెలంగాణ ఫ్రెండ్లీ పోలీస్ అనడానికి ఇదొక నిదర్శనం అని వాహన చోదకులు పలువురు ప్రసంసించారు

# డ్వాక్రా మహిళలకు గుడ్ న్యూస్ పిల్లల చదువు కోసం డ్వాక్రా మహిళలకు భరోసా



**నమస్తే హైదరాబాద్ :** ,డ్వాక్రా మహిళల పిల్లల చదువుకు భరోసానిచ్చేలా కూటమి ప్రభుత్వం మరో కొత్త పథకానికి రూపకల్పన చేసింది. వారి విద్యా వికాసానికి తోడ్పడేందుకు 4% వడ్డీకే (35 పైసలు) రుణాలు అందించాలని నిర్ణయించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ(సెర్ప్) పరిధిలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.10వేల నుంచి గరిష్ఠంగా రూ. లక్ష వరకు రుణం అందించనున్నారు. ప్రస్తుతం స్త్రీనిధి ద్వారా డ్వాక్రా సభ్యులకు 11% వడ్డీతో రుణాలిస్తున్నారు. ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా ఈ పథకానికి నామకరణం చేస్తూ అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. కేజీ నుంచి పీజీ వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు వర్తింప చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ' చేతులమీదుగా త్వరలో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా అధికారులు కసరత్తు పూర్తి చేశారు.స్త్రీనిధి నుంచి రుణంగా తీసుకునే మొత్తాన్ని పిల్లల చదువుకే వినియోగించాలి. వారి ఫీజు చెల్లింపులు, పుస్తకాలు,యూనిఫాం, ఇతర వాటి కొనుగోలుకు వెచ్చించవచ్చు.సాంకేతిక విద్యలో అవసరాలకు ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుంది. నివాస ప్రాంతం నుంచి దూరంగా ఉండేపాఠశాలలకు వెళ్లేందుకు సైకిళ్ల కొనుగోలుకు అనుమతిస్తారు. అయితే ఎందుకోసం వినియోగించామో సంబంధిత రసీదును స్త్రీనిధి అధికారులకు అందించాలి.

రుణ మొత్తాన్నివాయిదాల రూపంలో చెల్లించాలి. తీసుకున్న మొత్తానికి అనుగుణంగా కనిష్ఠంగా 24 నెలల నుంచి గరిష్ఠంగా 36 నెలల వరకు చెల్లించే వెసులుబాటు కల్పిస్తారు. ఏడాదికిరూ.200 కోట్లు ఖర్చు చేసేలా ప్రణాళిక రూపొందించారు.

# ఇక ప్రతి ఏడాదీ డీఎస్సీ నోటిఫికేషన్: మంత్రి లోకేష్

అమరావతి, జూన్ 7: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగులకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ గుడ్‌న్యూస్ చెప్పారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు ఇకపై యేటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం (జూన్ 6) ఉండవల్లిలోని ఆయన నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య, సమగ్ర శిక్షా అభియాన్‌లపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే చరిత్రలో తొలిసారి అత్యధికంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టామన్నారు. డీఎస్సీ మొదటి రోజు పరీక్షలు ఎక్కడా ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా ప్రశాంతంగా జరిగాయని అన్నారు. తొలిరోజు మొదటి విడతకు 88 శాతం, మధ్యాహ్నం విడతకు 86 శాతం మంది హాజరైనట్లు తెలిపారు. మిగతా పరీక్షలు కూడా సజావుగా జరిగేటట్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రంలో మోడల్ విద్య తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, ఉపాధ్యాయుల బదిలీలు సైతం పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు.మంత్రి లోకేష్ ఇంకా ఈ విధంగా మాట్లాడారు. రాబోయే మూడేళ్లలో అక్షరాస్యతలో దేశంలోని మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీ ఉండబోతుందని అన్నారు. వందశాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా అక్షర ఆంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని త్వరలోన చేపడామన్నారు. ఇంకా రాష్ట్రంలో 15 నుంచి 59 ఏళ్ల వయసున్న వారిలో దాదాపు 81 లక్షల మంది నిరక్షరాస్యులుగా ఉన్నట్లు తెలిపారు. వయోజన విద్య కోసం ఇకపై మిషన్ మోడ్‌లో ప్రభుత్వం పనిచేయనున్నట్లు తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది మార్చిలో 3.95 లక్షల మందికి అక్షరాస్యత పరీక్షలు నిర్వహించగా.. వారిలో 3.53 లక్షల మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. స్కిల యాప్‌ను ఉన్నతీకరించి, పోర్టల్‌లో అభ్యర్థుల నమోదు, శిక్షణ, సామర్థ్య పరీక్ష, సర్టిఫికేషన్‌తోపాటు ఉద్యోగ ఖాళీల వివరాలను పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని అన్నారు. నైపుణ్య శిక్షణ అందించి ఇప్పటి వరకు 77,703 మందికి ఉద్యోగాలు కల్పించిట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ సీఈఓ గణేష్‌కుమార్ మంత్రికి వివరించారు. నైపుణ్యం యాప్ ద్వారా 6,83,052 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 6,45,163 మందికి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.

# ఏఐజీ హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం.. చెలరేగిన మంటలు


హైదరాబాద్, జూన్ 7: నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈరోజు (శనివారం) స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళు _న్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈరోజు ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు.

## సినిమా



## మరోసారి అందరి మనసులు గెల్చుకున్న సోనూసూద్..

రీల్ లైఫ్ లో ఎక్కువగా విలన్ గా కనిపించే సోనూసూద్ రియల్ లైఫ్‌లో మాత్రం హీరో అనిపించుకున్నాడు. కరోనా ఆపత్కాలంలో అతను అందించిన సేవలు, సహాయక కార్యక్రమాలు, దాన ధర్మాలను ఎవరూ అంత ఈజీగా మర్చిపోరు. ఆ తర్వాత కూడా సోనూ సేద్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సహాయక కార్యక్రమాలు చేస్తున్నాడీ రియల్ హీరో. ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్నాడు. ప్రస్తుతం సినిమా షూటింగులో బిజీగా ఉంటోన్న సోనూసూద్ ఇటీవల తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నాడు. అయితే తిరుగు ప్రయాణంలో భాగంగా తిరుమల అంతా కలియ తిరిగాడు సోనూసూద్. ఇదే క్రమంలో తిరుమలలో తట్టపైన బేల్ పూరి విక్రయిస్తున్న చిరువ్యాపారి జ్యోతితో సరదాగా ముచ్చటించాడు. ఆమె కుటుంబ విషయాలు, యోగక్షేమాలు, అలాగే వ్యాపార విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇక బేల్ పూరి ధర అడిగి తెలుసుకున్న సోనూసూద్ ఆ తర్వాత ఆమె దగ్గర కొను గోలు చేసి రుచి చూశాడు. భేల్ పూరి చాలా బాగుందని ఆమెకు కితాబిచ్చాడు. చిరు వ్యాపారుల దగ్గర మనం కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని సోనూసూద్ చెప్పడంతో జ్యోతి చాలా సంబరపడిపోయింది. గత 25 సంవత్సరాలుగా తిరుమలలో భేల్ పూరి విక్రయిస్తున్నానని ఆమె చెప్పుకొచ్చింది. సినిమా స్టార్ అయినా ఓ సాధారణ వ్యక్తిలా భేల్ పూరి కొను గోలు చేసి జ్యోతితో ముచ్చటించాడు సోనూ సూద్. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. దీనిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు సోనూ సూద్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



## ఇది మామూలు ఆకు కాదు భయ్యా.. వందల రోగాలకు చెక్‌పెట్టే దివ్యౌషధం..!



మునగ చేసే మేలు దాదాపు అందరికీ తెలిసిందే.! చాలా మంది మునగ కాయలను ఎక్కువగా ఉపయోగిస్తారు. మునగ కాయలతో పప్పు, సాంబార్, కూరలు తయారు చేస్తుంటారు. మునగలోని ఔషధ గుణాలు, పోషకాల వల్ల 300లకు పైగా రోగాలను అంతం చేసే శక్తి ఉందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, మునగ ఆకులతో కూడా అంతే ప్రయోజనం ఉంటుందని మీకు తెలుసా..? తరచూ మునగాకు మీ ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు అంటున్నారు నిపుణులు. మునగాకులో ఏ, బీ, సీ విటమిన్‌లుంటాయి. క్యాల్షియం, పొటాషియం, ఐరన్%ౌ% మెగ్నీషియం, ఫాస్ఫరస్ కూడా ఉంటాయి. తరచూ తింటే చాలా మంచిది. రోజూ కూరల్లో వేసుకుంటే ఇంకా మంచిది.విటమిన్ %జ% అధికంగా ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది. దీంతో సాధారణ దగ్గు, జలుబు నుంచి, ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. కంటి చూపు మెరుగుపరచుకోవడానికి.. ఎప్పటికి సైట్ రాకుండా ఉండడానికి కూడా ఈ ఆకు ఎంతో ఉపయోగపడుతుంది. మునగాకుల్లో అధిక మొత్తంలో క్యాల్షియం, ఫాస్ఫరస్ ఉంటాయి. ఇవి మన శరీరంలోని ఎముకలు, దంతాలకు ఎంతో మేలు చేస్తాయి. మునగాకు రోజూ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. మునగాకుల్లో ఉండే, అనేక సమ్మేళనాలు మీలో కొలెస్ట్రాల్‌ను, బీపీని తగ్గిస్తాయి. మునగాకుల్లో పొటాషియం, క్యాల్షియం అధికంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. కండరాల పనితీరు మెరుగు పడుతుంది. ఐరన్ కంటెంట్ అధికంగా ఉండి హీమోగ్లోబిన్ పెంచుతుంది. రోజు మునగాకు తినడం వల్ల.. రక్తంలో షుగర్ స్థాయిలను నియంత్రిస్తుంది. కాల్షియం అధికంగా ఉండి ఎముకలకు బలం కలిగిస్తుంది. వారానికి కనీసం మూడుసార్లు మునగాకు కూరను ఆహారంగా తీసుకోండి. ఇది సహజ ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. మునగాకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పొట్ట నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఈజీగా బరువు తగ్గుతారు. అంతేకాదు.. మునగాకు వాడకంతో కొవ్వు కణాలు సులభంగా కరిగిపోతాయి. ఏదో ఒక రూపంలో తరచూ మునగాకులను తినడం వల్ల లివర్, శరీరంలోని వ్యర్థాలు బయటకు పోయి డిటాక్స్ అవుతాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది.

## ఈవీ కార్ల అమ్మకాల్లో మహీంద్రా రికార్డులు..



మహీంద్రా %డ% మహీంద్రా ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల్లో ఏ కంపెనీ సాధించని కొత్త మైలురాయిని సాధించింది. ఆ కంపెనీ మార్చి మధ్యలో ప్రారంభించిన ఈవీ డెలివరీలు కేవలం 70 రోజుల్లోనే 10,000 యూనిట్లకు పైగా కార్లు అమ్ముడయ్యాయి. ఎక్స్ఈవీ 9ఈ, బీఈ6 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలు కారణంగానే ఈ స్థాయి అమ్మకాలు సాధ్యమయ్యాయి. ఈ కంపెనీ ప్రస్తుతం రెండు మోడళ్లలో పూర్తిగా లోడ్ చేయబడిన 'ప్యాక్ త్రీ' వేరియంట్లను మాత్రమే అందిస్తోంది. ఈ కార్లు 79 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్తో వస్తాయి.మహీంద్రా ప్రతి మోడల్‌కు సంబంధించిన వ్యక్తిగత అమ్మకాల గణాంకాలను వెల్లడించనప్పటికీ ప్రారంభ ట్రెండ్ స్పష్టంగా ఎక్స్ఈవీ 9ఈ మరింత ప్రజాదరణ పొందుతున్నట్లు చూపిస్తుంది. రెండు మోడళ్లపై కస్టమర్ ఆసక్తి ప్రారంభం నుంచి అధికంగా ఉంది. బుకింగ్స్ మొదటి రోజున మహీంద్రాకు కలిపి 30,179 ఆర్డర్లు వచ్చాయి. వాటిలో ఎక్స్ఈవీ 9ఈ 56 శాతం, బీఈ 6 మిగిలిన 44 శాతం బుక్లింగ్లను పొందాయి. బుకింగ్స్ మొత్తం విలువ రూ. 8,472 కోట్లుగా ఉంది. ఎక్స్ఈవీ 9ఈ ధర రూ.21.90 లక్షల నుంచి రూ.30.50 లక్షల మధ్య ఉంటుంది. బీఈ 6 ధర రూ.18.90 లక్షల నుంచి ప్రారంభమై రూ.26.90 లక్షల వరకు ఉంటుంది. ఎక్స్ఈవీ 9ఈ కారును ఒక్కసారి ఛార్జ్ చేస్తే 656 కి.మీ మైలేజ్ ఇస్తుంది. అలాగే బీఈ 6 683 కి.మీ మైలేజ్ ఇస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ రెండు ఎస్‌యూవీలను 140 కేడబ్ల్యూ డీసీ ఫాస్ట్ ఛార్జర్ ఉపయోగించి కేవలం 20 నిమిషాల్లో 20 నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చు. ఎక్స్ఈవీ 9ఈ 282 బీహెచ్‌పీ, 380 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. క్యాబిన్ లోపల మహీంద్రా ఎస్‌యూవీలను హైటెక్ సెటప్‌తో అమర్చారు. ఇందులో మూడు స్క్రీన్లు, 16 స్పీకర్ సౌండ్ సిస్టమ్, ఏఆర్-ఆధారిత హెడ్స్- అప్ డిస్ప్లే, డ్రైవర్, ప్రయాణీకులను పర్యవేక్షించడానికి కెమెరాలు వంటి ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి.

## శ్రేయాస్ నా చెంప మీద కొడితే బాగుండేది..



ఫైనల్లో పంజాబ్ కింగ్స్ (%ూదీఖు%) చేతిలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ జం ాదీఖు%) ఓడిపోయింది. దీంతో ఆ జట్టు తొలి ట్రోఫీని ఎత్తేయాలనే కల చెదిరిపోయింది. బ్యాటర్ల వైఫల్యమే జట్టు ఓటమికి ప్రధాన కారణమైనప్పటికీ, ఆ జట్టు అన్‌క్యాప్డ్ ప్లేయర్ శశాంక్ సింగ్ విజయం కోసం ఒంటరిగా పోరాడి మ్యాచ్‌ను చివరి వరకు ఉత్కంఠభరితంగా మార్చాడు. అయితే, %ఖూూ% ఫైనల్ తర్వాత మాట్లాడిన పంజాబ్ కింగ్స్ బ్యాట్స్‌మన్ శశాంక్ సింగ్ ఒక షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు.

తన తప్పును ఒప్పుకున్న శశాంక్..%ఖూూ% 2025 క్వాలిఫయర్ 2లో పంజాబ్ కింగ్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ముంబై జట్టును ఓడించడంలో పంజాబ్ విజయం సాధించింది. కెప్టెన్ శ్రేయాస్ ఆడిన ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌లో పంజాబ్ విజయానికి ప్రధాన కారణం. ఒకవైపు వికెట్లు పడిపోతుండగా, మరోవైపు శ్రేయాస్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. అందుకే పంజాబ్ ఫైనల్‌కు చేరుకుంది. అయితే, ఈ మ్యాచ్‌లో, గేమ్ ఫినిషర్‌గా పేరుగాంచిన శశాంక్ సింగ్‌పై చాలా అంచనాలు ఉన్నాయి.శశాంక్ పట్ల బహిరంగంగా అసంతృప్తి..ఎందుకంటే, అయ్యర్ తప్ప జట్టులోని కీలక ఆటగాళ్లందరూ పెవిలియన్ చేరారు. ఈ దశలో, అయ్యర్ ఇన్నింగ్స్ పూర్తి చేయడానికి ఒక ఆటగాడు అవసరం. దీనికి అనుబంధంగా శశాంక్ బ్యాటింగ్‌కు వచ్చాడు. కానీ, శశాంక్ బాధ్యతారహితంగా ఆడటం వల్ల రనౌట్ అయ్యాడు. మ్యాచ్ తర్వాత, కెప్టెన్ శ్రేయాస్ బహిరంగంగా శశాంక్ పట్ల తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. దీని గురించి ఒక ఇంటర్వ్యూలో శశాంక్ సింగ్ మాట్లాడుతూ, శ్రేయాస్ సరైన పని చేశాడు. నేను దానికి అర్హుడిని. అయ్యర్ నన్ను చెంపదెబ్బ కొట్టి ఉంటే బాగుండేది. ఫైనల్ వరకు నాన్న కూడా నాతో మాట్లాడలేదు. నేను రనౌట్ అయిన సమయం జట్టుకు చాలా ముఖ్యమైనది. కానీ, నేను తప్పు చేశాను. మ్యాచ్ తర్వాత, శ్రేయాస్ నా నుంచి అలాంటి తప్పును ఊహించలేదని స్పష్టంగా చెప్పాడు. తరువాత, అతను నన్ను భోజనానికి తీసుకెళ్లాడు.

ఫైనల్‌లో శశాంక్ ప్రదర్శన.. ముంబై ఇండియన్స్‌తో జరిగిన క్వాలిఫయర్ 2లో శశాంక్ సింగ్ పెద్ద స్కోరు సాధించలేకపోయినప్పటికీ, %ఖూూ% 2025 ఫైనల్‌లో అతను అజేయంగా 61 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ అభిమానుల ప్రశంసలను అందుకుంది. అయితే, శశాంక్ తన జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమయ్యాడు. %ఖూూ% 2025లో ఆడిన 17 మ్యాచ్‌ల్లో శశాంక్ సింగ్ 50 సగటుతో 350 పరుగులు చేశాడు. అతని అత్యధిక వ్యక్తిగత స్కోరు అజేయంగా 61 పరుగులు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 09-06-25 (4).pmd 8 6/9/2025, 3:27 AM